సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,1 జూలై 2024



# రూ.19 కోట్ల 65 లక్షలు పింఛన్ల పంపిణీకి చర్యలు

**- ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్:** ఆచంట నియోజకవర్గంలోని 29825 మందికి 19కోట్ల 65లక్షల రూపాయల పింఛన్ పంపిణీ చేయనున్నట్లుమాజీమంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు.ఆదివారం ఉదయం పెనుమంట్రమండలం మార్టేరుశ్రీ వేణుగోపాలస్వామి ఆడిటోరియంలో ఆచంట నియోజకవర్గ పింఛన్ పంపిణీ సంబరాల కార్యక్రమంలో నిర్వహించారు.ఈసందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెదేపా సర్పంచులకు కూడా ప్రాధాన్యం ఇవ్వకుండా అరాచక పాలన చేసిన ఘనత వైసిపి వారికే దక్కుతుందని అన్నారు. ప్రజలు సాధించిన ప్రభుత్వం టిడిపి అని ప్రతికార్యకర్త నుండి ప్రతి ప్రజా ప్రతినిధికి గౌరవం తెదేపా ప్రభుత్వంలో ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పూర్తయితేనే గాని పూర్తి పెన్షన్ పంపిణీ చేయలేదని ఆయన గుర్తు చేశారు.ఆక్వా రైతులకు రూ.150 పైసలకే విద్యుత్ అందిస్తామని ఎమ్మెల్యే పితాని అన్నారు.ఈకార్యక్రమంలోగ్రామసర్పంచ్లుమట్టా కుమారి,మామిడి చెట్టి దుర్గా, ఎంపీటీసీ పెనుగొండ లక్ష్మీ,ఆచంట జడ్పీటీసీ ఉప్పలపాటి సురేషబాబు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, ఆచంట బీజేపీ కన్వీనర్ కెహెచ్‌వి ప్రసాదరెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి,వెలిశెటిబాబూరాజేంద్ర ప్రసాద్, కేతామీరయ్య, జవ్వాది బాలాజీ నాయుడు,కొయ్యవెంకటకార్తిక్, ఎంపీడీఓ పద్మజ, తహసీల్దార్ కె లక్ష్మీకళ్యాణి, ఎస్కె అలీ,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడే పెంచిన 7వేల రూపాయల పింఛన్ల పంపిణీ

**- జిల్లాలో 2.68 లక్షల మందికి రూ.182.73 కోట్లు పంపిణీ**

**- రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార శాఖల మంత్రి పార్థసారథి**



**నూజివీడు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలులో భాగంగా వృద్ధాప్య పింఛన్లు జూలై మాసానికి సంబందించి రూ.4వేలు ,గత 3 నెలల అరియర్స్ రూ.3వేలు కలిపి మొత్తం7వేలరూపాయలుపింఛన్లపంపిణీ కార్యక్రమం ఒకపండుగ వాతావరణంలో జూలై1వతేదీ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఏలూరు జిల్లాలో 2.68 లక్షల మందికి రూ.182.73 కోట్లు పంపిణీకి అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సోమవారంఉదయం 6గంటలకు పార్టీనాయకులు, మండల,గ్రామవార్డు నాయకులు,అభిమానులుఅందరూసమన్వయంతో సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి ఉదయం 6గంటలకుఒకపండుగ వాతావరణంలో అవ్వతాతలకు పింఛన్లు పంపిణీ చేసి పించనుదారుల కళ్ళలోఆనందాన్ని నింపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమానికిఅంతా కలిసికట్టుకొని పెద్దఎత్తున కదిలిరావాలని రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. మంత్రి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలోపాల్గొనే వివరాలు ఉదయం 6గంటలకు నూజివీడు రూరల్ మండలం, పోతురెడ్డిపల్లిగ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమం .ఉదయం 7:30 నిమిషాలకు నూజివీడుగాంధీనగర్‌లోపింఛన్ పంపిణీకార్యక్రమం ఉదయం10గంటలకుఆగిరిపల్లి పట్టణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

# 'పోలవరం'ను పరిశీలించిన అంతర్జాతీయ నిపుణులు

## త్వరలో 'ప్రాజెక్టు 'పనుల్లో కదలిక



**పోలవరం,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్టు ఎందుకు నిలిచిపోయింది? ప్రాజెక్టు నిర్మాణంలో అడ్డంకులు ఏమిటి? పనులను తిరిగి ఎలా ప్రారంభించాలి అనేఅంశాలపైఅంతర్జాతీయనిపుణులబృందం పరిశీలిస్తోంది. 4రోజుల పర్యటనలో భాగాంగా కాఫర్ డ్యామ్‌లు, డయాఫ్రమ్ వాల్‌ను పరిశీలించినఅనంతరం,పనులపురోగతిపైనివేదిక ఇవ్వనున్నారు. పోలవరంలో కీలకసాంకేతికసవాళ్లను పరిష్కరిం చేందుకు అంతర్జాతీయ జలవనరుల నిపుణుల బృందం ఆదివారం ప్రాజెక్టును పరిశీలించింది. అమెరికా, కెనడాల నుంచి నలుగురు నిపుణులు వచ్చారు. కేంద్ర, రాష్ట్ర జలనరుల శాఖ అధికారులతో ఢిల్లీలో నిపుణులు బృందం సమావేశం అయ్యారు. కెనడాకు చెందిన నలుగురు నిపుణులు శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. నాలుగు రోజుల పాటు అంతర్జాతీయ నిపుణులు అక్కడే ఉంటారు. ఇందులో పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్యులు, కేంద్ర జలసంఘం నిపుణులు, సీఎస్ఎంఆర్ఎస్ సంస్థ ప్రతినిధులు, వ్యాప్కోస్, బావర్,కెల్లర్,మేఘా కంపెనీ ప్రతినిధులు, అంతర్జాతీయ డిజైన్ సంస్థ అఫ్రి ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. ఆ తర్వాత నైపుణ్య ఏజెన్సీలు, నిపుణులతో అంతర్జాతీయ నిపుణుల బృందం చర్చించనున్నారు.ఇందులోభాగంగాడిజైన్లను రూపొందించేందుకు అంతర్జాతీయ డిజైన్ ఏజెన్సీ అఫ్రి సాయం తీసుకుంటున్నారు. వీరికి తోడు అమెరికాకు చెందిన డేవిడ్ బిపాల్, గియాస్ ఫ్రాంకో డి సిస్కో, సీస్‌హించ్‌బెర్గర్,కెనడాకుచెందినరిచర్డ్‌డోన్నెల్లీలు నియమితులయ్యారు.పోలవరం ప్రాజెక్టులో సవాళ్లకు సంబంధించిన కీలక అంశాల్లో వీరంతా నిపుణులు.అంతర్జాతీయడ్యాంభద్రతనైపుణ్యం ,స్ట్రక్చరల్‌ఇంజినీరింగ్,స్ట్రక్చరల్‌సొల్యూషన్స్,సివిల్ ఇంజినీరింగ్, హైడ్రాలిక్ నిర్మాణాలు, జియో టెక్నికల్ ఇంజినీరింగ్ వంటిఅంశాల్లోవీరికి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం ఉండటంతో వీరినిఎంచుకున్నట్లుకేంద్రజలసంఘం పేర్కొంది.

# ప్రజల సమస్యల పరిష్కారం బాధ్యతగా భావించాలి

**- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** ప్రజలు మనకు ఇచ్చింది అధికారం కాదు - వాళ్ల పట్లభాధ్యత. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలని,ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా ఉండాలి అని సూచించారు.విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలసేవలుపార్టీఎన్నటికీ మరచిపోదు అనిపార్టీనాయకులతోదెందులూరుఎమ్మెల్యే చింతమ నేని ప్రభాకర్ అన్నారు.దుగ్గిరాలలోకి క్యాంపు కార్యాలయంలోఆదివారం ఉదయం పెదపాడు మండలానికి చెందినసమన్వయ కమిటీ సభ్యుల బృందం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచం అందించి పట్టు శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామివారిప్రతిమను బహుకరించి ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గత 5ఏళ్లుగా జరిగిన వైసిపి అవినీతి అరాచక పాలనలో విసుగు చెందిన ప్రజలు అపారమైన నమ్మకంతో ఓట్లు వేసి కూటమి ప్రభుత్వానికి భారీ స్థాయిలో విజయం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండలంలోని నియోజక వర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీరామ్ ప్రసాద్, గారపాటి రామ సీతా,మోరు శ్రావణి దశరథ్, గుత్తా అనిల్, లావేటి శ్రీనివాస్,ఎం వెంకటేశ్వర రావు,ముళ్ళపూడి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల దృష్టికి 104 ఉద్యోగుల సమస్యలు



**నరసాపురం,మేజర్‌న్యూస్:** అపరిష్కృతంగాఉన్నసమస్యలు పరిష్కరించాలని కోరుతూ 104 ఉద్యోగులు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఆదివారం పాలకొల్లులోని క్యాంపు కార్యాలయంలో మంత్రుని కలిశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుసల్మాన్ ఖాన్,సురేష్ మాట్లాడుతూ 2008సంవత్సరం నుండిఈవాహనాలపై పనిచేస్తున్న ట్లు తెలిపారు.ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు పెంచాలని, చాలీచాలని జీతం నుంచి పీఎఫ్ సొమ్ము కట్టించుకుంటున్నా రని,ప్రతినెల జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈకార్యక్రమంలో కాటం సత్య నారాయణ, సింగ్తది తరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో తూడు తొలగించిన ఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురం నిడదవోలు ప్రధాన పంట కాలవలో తూడు ఎక్కువగా పెరిగి పోయి దిగువ ప్రాంతాలకు పంట నీరు వెళ్లే అవకాశం లేకుండా ఉన్నది.

ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తూడు తొలగింపునకు సొంత ఖర్చులతో సుమారు పది కిలోమీటర్ల మేర పనులు చేపట్టారు. జెసిబిల ద్వారా ఆదివారం ఈ పనిని జనసేన పార్టీ జిల్లా నాయకుడు బందెల రవీంద్ర కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రుస్తుంబాద నుండి మొగల్తూరు లాక్ వరకు పంట కాలువ పూర్తిగా తూడు, తొలగింపు పనులు చురుగ్గా సాగుతున్నాయి. పంట కాలువలకు నీరు వచ్చిన వెంటనే కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించవలసిన బాధ్యత అధికారులపై ఉన్నది. ఈ ఏడాది అలా జరగకపోవడంతో శివారు ప్రాంతాలకు తాగునీరు అందటం లేదు. ప్రభుత్వం ద్వారా అంచనాలు, పనులు ప్రారంభం ఆలస్యమవుతుం దని గమనించిన ఎమ్మెల్యే సొంత డబ్బులతోపనులు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, ఎడ్లపల్లి మహేష్,పలువురు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జగన్ ఖజానా ఖాళీ చేసినా మాట నిలబెట్టుకుంటున్నాం

**పెన్షన్ పెంపు చారిత్రాత్మకం - మానవతావాది సీఎం చంద్రబాబు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** జగన్ రాష్ట్ర ఖజానాను ఖాళీచేసి 12లక్షల కోట్లు అప్పుపెట్టిన పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా పెద్ద ఎత్తున పెన్షన్‌సొమ్మునుపెంచి పంపిణీ చేయబోతున్నామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జులై ఒకటో తేదీన పంపిణీ చేయబోయే పెన్షన్ల పెంపు సొమ్మును ఎటువంటి పొరపాట్లులేకుండాప్రతి లబ్ధిదారుని ఇంటికినేరుగావెళ్లి అందించేలా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లుచేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లులో ఆదివారం పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో పెన్షన్ల పెంపు పంపిణీ గురించి సమీక్ష చేశారు.ఈసందర్భంగామంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఆదరణ లేకనిరాధారణకు గురైన దివ్యాంగులు, వృద్ధులు,వితంతువులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు పెన్షన్ సొమ్మును పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న మానవతా వాదిగా నిలిచారన్నారు. జగన్ ఐదేళ్లు విడతలగా పెన్షన్ పెంచడం వలన దివ్యాంగులు వృద్ధులువితంతువులు నష్టపోయారని మంత్రి రామానాయుడు తెలిపారు. పెన్షన్ పథకం రాష్ట్రంలో తొలిగా అమలు చేసిన ఘనత ఆనాడు టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌దే అన్నారు.ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ విజయ్‌సారథి, ఎంపీడీవోలు అనుపమ,సుహాసిని ,శ్రీనివాస్ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విధానపరమైన నిర్ణయం

**- కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయం ప్రభుత్వ పాలసీ ప్రకారం తీసుకున్న విధానపరమైన నిర్ణయం అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. భీమవరంలోని పంచారామ క్షేత్రమైన సోమేశ్వర్ స్వామి దేవాలయంలో ఆయన ఆదివారంసతీసమేతంగా ప్రత్యేక పూజలు, మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ పై పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్ ఉన్న కారణంగా స్టీల్ ప్లాంట్ యధావిధిగా ఉండాలని మన తెలుగు ప్రజలకు ఉందని, స్టీల్ ప్లాంట్‌పై ఏఒక్కరూ నిర్ణయం తీసుకునేది కాదని, మోడీ అధికారంలోకి రాకముందే పాలనాపరంగా తీసుకున్న నిర్ణయం అనిఅన్నారు. ఇదిఒక్కవిశాఖఉక్కుకు సంబంధించిన విషయం కాదని రీ ఇన్వెస్ట్మెంట్‌లో భాగంగా స్టీల్ ప్లాంట్ దాని పరిధిలోకి వచ్చిందన్నారు.విశాఖ ఉక్కును రక్షించుకోవడానికి ఉన్న అంశాలన్నిటిపై చర్చిస్తానన్నారు. కేంద్ర ఉన్నతాధికారులు, ఫైనాన్స్ మినిస్టర్, కేంద్ర పెద్దలతో కలిసి మాట్లాడి అనంతరం ప్రధాని మోడీతో మాట్లాడి ప్రధాన నిర్ణయం మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. ఉక్కు పరిశ్రమ రక్షించుకోవాలని జిల్లాలోనే కాక రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ కృషి చేస్తున్నారన్నారు.

# ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తాను

**- ప్రతి శనివారం గవర్నమెంట్ ఆఫీసుల్లో సుడిగాలి పర్యటన**

**- నేడు జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చరిత్ర సృష్టించాలి**



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెంలో ఆర్యవైశ్యుల సన్మాన సభకు విచ్చేసిన చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్‌ను ఆర్య వైశ్యులు సన్మానించారు.వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆర్యవైశ్యకళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులుకు అండగా నిలుస్తానని,ఎన్నికల్లో జంగారెడ్డిగూడెం నుండి మంచి మెజార్టీ ఇచ్చారని. పట్టణంలో ఉన్న ప్రతి సమస్య తీరుస్తానని,వ్యాపారులకు అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. జులై ఒకటో తేదీ సోమవారం జరగనున్న పెన్షన్ కార్యక్రమాలపై ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలకుడు, సామాజిక పెన్షన్ విధానానికి ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ పేరును పెన్షన్ల కార్యక్రమానికి పెట్టారని,ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇకపై మీ ఇంటి వద్దకొచ్చి సామాజిక పెన్షన్ల పంపిణీ జులై ఒకటో తారీకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతుందని అన్నారు. ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు.

# టిడ్కో ఇళ్ల వద్దే రేషన్ షాపు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** పాలకొల్లు పట్టణంలో గల ఆంధ్రప్రదేశ్ టిడ్కో గృహసముదాయముల వద్ద రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ఇక్కడ నివసించుచున్న సుమారు 2 వేల పేద కుటుంబాల వారి సౌకర్యార్థం ఒక రేషన్ షాపు స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేయించారు,ఆదివారం ఆయన చేతుల మీద ప్రారంభించారు, ఈ ప్రారంభోత్సవానికితాసిల్దారుసిఎస్‌డిటిపాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో కర్నేని రోజా రమణి, గౌరునాయుడు, పొట్నూరి శ్రీనివాసరావు, పెచ్చెట్టి బాబు ,ఉన్నమట్ల కఫర్థి , ధనని సూర్య ప్రకాష్, చౌక డిపోల డీలర్ మండల ప్రెసిడెంట్ సాగాబాబ్జిసెక్రటరీ సిరికొండ శ్రీనివాస రావు,కోశాధికారిఅడ్డాలఉమామహేశ్వర,యాళ్ళ ప్రసాద్,ఉపాధ్యక్షులు కోట గణేష్,ఉపాధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సేవలు

**- ఆకస్మిక తనిఖీలు చేస్తా**


**- వైద్య సేవల్లో లోపాలుంటే చర్యలు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టరు సి.నాగరాణి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసి,పలు వైద్య విభాగాలను పరిశీలించారు.ఓపివార్డులను,ప్రసూతి వార్డులను పరిశీలించి, అక్కడ ఉన్న రోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవలు సౌకర్యాలనుజిల్లాకలెక్టరుఅడిగి తెలుసుకు న్నారు. ప్రసూతి వార్డులో ఒక శిశువును జిల్లా కలెక్టరు ఎత్తుకునిముద్దాడి,కుటుంబయోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది విధులకు హాజరయ్యే వారి పేర్లు, సమయాన్ని తెలిపే డిస్ ప్లే బోర్డును, రిజిస్టర్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే డెలివరీ కేసులు, ఒపీ కేసులు, హాస్పటల్లో ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్న వారి సంఖ్యను ఆరా తీశారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని, హాస్పటల్‌కి వచ్చిన ప్రతి రోగిని చిరునవ్వుతో పలకరించాలని ,సగం రోగం నయమవుతుందని ఆమె అన్నారు. తాను తరచూ ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగులు నుండి ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత వైద్యాధి కారులను, వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. జూలై1తేదీనుండిఆగస్టు31వరకు డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు.హాస్పటల్‌ఇంచార్జి సూపర్డెంటుడా.ఓ.రవి కుమార్, డ్యూటీ వైద్యులు డా. రిచర్డ్స్ బూన్, హెడ్ నర్సు యస్.కె. ఫాతిమా, వివిధ విభాగాల వైద్య సిబ్బంది, నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం పూర్తి చంద్రబాబుకే సాధ్యం

**- ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



**న్యూఢిల్లీ/ఏలూరు, మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గ పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పోలవరం ప్రాజెక్ట్‌పై ఒక టీవీ చానల్ వైసిపి నాయకుల దుష్ప్రచారాన్ని ఖండించారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు 2014 వ సంవత్సరంకి ముందు ఐదు శాతం నుంచి ఆరు శాతం మాత్రమే జరిగాయని 2014 నుంచి 2019 వరకు 68శాతం పనులు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పూర్తి చేశామన్నారు.కానీవైసిపిప్రభుత్వంలోగడచిన ఐదుసంవత్స రాలలో కేవలం 3.8శాతం పనులు మాత్రమే జరిగాయని,ప్రాజెక్ట్‌పై గతప్రభుత్వ పాలకులకు, మంత్రులకు అవగాహన లేకపోవడం,గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన పోలవరం ప్రాజెక్ట్ పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్షం కారణంగా పోలవరం ప్రాజెక్ట్ కి తీవ్రమైన నష్టం జరిగిందని టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనె పోలవరం ప్రాజెక్ట్‌ని సందర్శించి ప్రాజిక్ట్ ఎంత నష్టం జరిగింది, ప్రాజెక్ట్ పనులు ఎలా గాడిన పెట్టాలనే దానిపై ద్రుష్టిసారించాలని పోలవరం ప్రాజెక్ట్‌సందర్శనచేసారని ఎంపి వెల్లడించారు.

పోలవరంపై పూర్తి అవగాహన నారాచంద్రబాబు నాయుడుకి ఉన్నట్టు మరెవరికి లేదని,ప్రాజెక్ట్‌పై చిత్తశుద్ధితొ రాబోయే అయిదేళ్ళలో పూర్తి చేసే బాధ్యత చంద్రబాబునాయుడు ప్రభుత్వం తీసుకుంటుందని ఎంపి పుట్టా మహేష్ వెల్లడించారు.

## జాతీయస్థాయి పోటీలకు సిఆర్ఆర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక సర్ సి ఆర్ ఆర్ పబ్లిక్ స్కూల్ నందు 11వ తరగతి చదువుతున్న ఐ.నాగ సింధు విజయవాడ లో జరిగిన వాటర్ పోలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంది. 7 నుండి 10వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్లో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఏలూరు జిల్లా నుండి అర్హత సాధించింది. జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థిని నాగ సింధును సర్ సి ఆర్ ఆర్ రెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ యమ్ బి ఎస్ వి ప్రసాద్ ,పాఠశాల కరస్పాండెంట్ వంకినేని రఘు కుమార్ , ప్రిన్సిపల్ పి. సాయి కుమారి శంకర్, అధ్యాపకులు అభినందించారు. కేవలం చదువు మీదే కాకుండా క్రీడలపై కూడా విద్యార్థులు శ్రద్ధ చూపే విధంగా వారిని ప్రోత్సహించి రాష్ట్ర ,జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందించబడుతుందని సర్ సి ఆర్ ఆర్ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది.

## యూపీఎస్సీకి ఎంపికైన కోమల్‌ని సత్కరిస్తున్న మంత్రి 'నిమ్మల'



పాలకొల్లు,మేజర్ న్యూస్: రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆయన కార్యాలయంలో ఆదివారం పాలకొల్లు పట్టణ కారుమూరి వారి వీధికి చెందిన యువతి కోమల్ జైన్‌ను శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఆమె యూపీ ఎస్ సిలో ఇండియన్ రైల్వే మేనేజ్మెంట్ సర్వీస్ లో ఎంపికైన సందర్భంగా మంత్రిని కలిసింది. కోమల్ తండ్రి బొనోరల్ జైన్, 19 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీకాకుళపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ చెంతకు యానాదులకు చెందిన కుటుంబాలు



చింతలపూడి,మేజర్ న్యూస్: చైల్డ్ హెల్ప్ లైన్ చెంతకు బందరు యానాదులకు చెందిన కుటుంబాలు సుమారు పది హేను ఏళ్ల క్రితం చింతలపూడి వలస వచ్చారు. 15 సంవత్సరాలుగా వీరు చింతలపూడిలో ఉంటూ ప్లాస్టిక్ ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఏటువంటి ఆధార్ కార్డు లు,ఇతర ఏమి లేవు. భిక్షాటన చేస్తూ,చెత్త ప్లాస్టిక్ ఎరుకుంటున్నారు.ఆయా స్వచ్ఛంద సంస్థలు అందించే ఆహారం తీసుకొని జీవం గడుపుతున్నారు. వీరిలో తమ్మీ శెట్టిలక్ష్మి,పోలయ్య దంపతులకు ఆరుగురు సంతానం.అందరు చిన్న పిల్లలే వయసు రీత్యా ముప్పై ఏళ్ళు లేని ఈ దంపతులకు ఆరుగురు సంతానం.వీరు చింతలపూడి మినీ బస్టాండ్‌లో తల దాచుకుంటున్నారు. వీరిని గమనించిన చింతలపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు,అజీమ్ చారిటీ చైర్మన్ అజాద్ వీరికి అన్ని సదుపాయాలు కల్పించాలని సంకల్పంతో చారిటబుల్ సభ్యులైన జి.లక్ష్మణ్,సాయి ,సహకారంతో వారికి 2020 లో ఆధార్ కార్డులు, తద్వారా రేషన్ కార్డులు ఇప్పించారు. వీరికి అప్పట్లో తహశీల్దార్ పోరంబోకు స్థలం ఇచ్చినా అది ఊరికి దూరం కావడంతో మినీ బస్టాండ్‌లో తలదాచుకుంటున్నారు. అయితే ఇటీవల వీరి ఆరుగురు సంతానంలో ఒకరైన తమ్మీ శెట్టి రాములమ్మ (7) కుక్క కాటుకు గురై తల్లి దండ్రులు బాధ్యత రాహిత్యం వల్ల అనారోగ్యంతో ఈ నెల 25 వ తేదిన మృతి చెందింది.రాములమ్మ మృతికి తీవ్ర మనస్తాపం చెందిన అజీమ్ చారిటీ అజాద్ స్థానిక మీడియా సహకారంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్.సూర్య చక్ర వేణి చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులును శనివారం లక్ష్మి పోలయ్యలతో సహా సంతానంను ఏలూరు జిల్లా బాలల సంరక్షణ అధికారి అదేశముల ప్రకారం చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి వైవీ రాజు స్థానిక మహిళా పోలీస్ సమక్షంలో పంచనామా రాసి ఏలూరు తీసుకెళ్ళారు. వీరికి అజీమ్ చారిటీ సభ్యులు లక్ష్మణ్ ,సాయి లు సహాయపడ్డారు. భిక్షాటన చేసే వారికి గుర్తింపు ఇచ్చి ,మృతి చెందిన రాములమ్మ లాగ ఇతర పిల్లలు కాకూడదు అని భావించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అజీమ్ చారిటీ వారిని స్థానికులు అభినందించారు.

## డిప్యూటీ కలెక్టర్ సోమశేఖర్‌ను సత్కరించిన కాపు సంక్షేమ సంఘం



ఏలూరు,మేజర్ న్యూస్: డిప్యూటీ కలెక్టర్ హెూదాలో జిల్లా విద్యాశాఖ అడిషనల్ ప్రాజెక్టుకో ఆర్డినేటర్‌గా ఉన్న సోమశేఖర్ పదవీ విరమణ సందర్భంగా కాపుసంక్షేమ సేవాసంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీరాములు మాట్లాడుతూ సోమశేఖర్ చేసివ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపుసంక్షేమ నేతలు పూజారి నిరంజన్, మోటేపల్లి చంద్రశేఖర్, సామర్ల వెంకటేశ్వరరావు, గునిశెట్టి రాజేష్,విఠాల శేషగిరి,మంచెం వెంకటేశ్వర రావు,కురెళ్ళ భాస్కర్,సవిరే రాజేష్,గుద్దటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచకప్ విజేత భారత జట్టుకు ఎంపి 'పుట్టా 'అభినందనలు



ఏలూరు,మేజర్ న్యూస్: టీ ట్వంటీ క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా పై భారత జట్టు ఘన విజయం సాధించడం పట్ల ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. 17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ ట్వంటీ వరల్డ్ కప్‌లో భారత్ విజయం తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి అభినందనలు తెలిపారు. టీం ఇండియా ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు, క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని ఆకాక్షించారు.

### కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ శిబిరం

– నాయుడు సేవలకు ప్రశంసలు



నర్సాపురం,మేజర్ న్యూ స్ : కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సమాజానికి కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని 31 వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ) అన్నారు. ఆదివారం పట్టణంలోని చినమామిడిపల్లి నాగారమ్మ ఆలయం వద్ద కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 52 వ ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ పాలూరి బాబ్జీ ప్రారంభించి మాట్లాడారు. దాన గుణంలో, గుప్త దానాలు చేయడంలో కొవ్వలి రామ్మోహన్ నాయుడుకు మించిన వారు లేరని అన్నారు. ఆయన సంపాదనలో ఎక్కువ మొత్తాన్ని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించడం గొప్ప విషయమన్నారు. విద్యా, వైద్య పరంగా ఎంతోమందిని ఆర్థికంగా ఆదుకున్న ఘనత కొవ్వలి నాయుడుకే దక్కుతుందని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి, ఆక్యుపంక్చర్ వైద్యులు కొండా శ్రీధర్ మాట్లాడుతూ సర్వరోగ నివారిణి ఆక్యుపంక్చర్ వైద్యమన్నారు. రామ్మోహన్ నాయుడు సమాజానికి చేస్తున్న సేవలను కొనియా డారు.ఈ కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, కోటిపల్లి బ్రహ్మానందం, భోగి రెడ్డి ముత్యం, రేవు పద్మారావు, పులఖండం వీర రాఘవులు,కోటిపల్లి గీతా, పంజా దినేష్, వడ్డీ అకేష్, బాబా, వర్మ, భగవాన్, రాయుడు తదితరులు ఉన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ అనే మాట వెనక్కు తీసుకోవాలి



పాలకొల్లు, మేజర్ న్యూస్: పి.వి.రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ రావు ఆధ్వర్యంలో పాలకొల్లు శాసన సభ్యులు జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి కమిటీ తరపున చిరు సత్కారం చేసి వినతిపత్రం ఇచ్చారు.ఎస్సి వర్గీకరణ చేస్తాము అని చెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబూనాయుడు,మాటలను వెనక్కు తీసుకొని దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏదైతే తీర్పు ఇచ్చిందో ఆ తీర్పును గౌరవించి ఆ ప్రయత్నాలు విరామించుకోవాలని, అన్న తమ్ములుగా కలిసి మెలిసి ఉండే మాల మాదిగల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అలాగే గత ప్రభుత్వంలో తీసేసిన 27 పథకాలను పునః ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నమండ బాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కొర్రపాటి వీరాస్వామీ, పగోజిల్లా అధ్యక్షులు బండి శ్యామ్ బాబు పాలకొల్లు మండలం సర్పంచ్‌ల చాంబార్ అధ్యక్షులు గుమ్మాపు పెద్దిరాజు, మొగల్తూరు మండలం అధ్యక్షులు ఇంజెటి కుమారస్వామీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్రిమినల్ చట్టాలపై పోలీసు అధికారులకు అవగాహన



ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాలపై అదనపు ఎస్పీ అడ్మిన్ జి స్వరూపా రాణి ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న డీఎస్పీలు, సిఐలు ,ఇన్స్పెక్టర్ లు ,ఎస్ఐలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జులై ఒకటో తేదీ సోమవారం నుండి అమలు చేసే నూతన చట్టాలపై అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి అడ్మిన్ మాట్లాడుతూ 1860 సంవత్సరము నుండి అమలులో ఉన్నటువంటి చట్టాలకు బదులుగా నేటి ఆధునిక ప్రపంచానికి అనుకూలమై నటువంటి చట్టాలను రూపకల్పన చేసి శాసన సంబంధమైనటువంటి ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రేపటి నుండి నూతన చట్టాలు భారతీయ న్యాయ సన్నిహిత (బి.ఎం.ఎస్) భారతీయ నాగరిక సురక్ష సన్నిహిత (బి.ఎం.ఎస్.ఎస్) భారతీయ సాక్ష అభినయం (బి.ఎస్.ఏ)అమలు చేయాలని కోరారు. పోలీస్ అధికారులకు ఏదైనా సహాయ సహకారాలు కావాలంటే జిల్లా ఎస్పీ ఆదేశాలపై సబ్ డివిజన్ లెవెల్లో న్యాయ సహాయకు లను ఏర్పాటు చేసినట్లు, కేసును నమోదు పరిచే సమయాలలో సంబంధిత అధికారులు సబ్ డివిజన్ లెవెల్ న్యాయ సలహాలను తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ కోర్టు అడిషనల్ పిపిబి బ్రహ్మయ్య,డిటిసిడి ఎస్పి కే ప్రభాకర్ రావు,డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు,లీగల్ అడ్వైజర్ కేగోపాలకృష్ణ ,డీఎస్పీలు, సిఏలు ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్‌లో పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

– విద్యార్థి దశ నుండే మంచిగా చదువుకోవాలి : జిల్లా కలెక్టర్



పెనుగొండ,మేజర్‌న్యూస్: విద్యార్థులుమంచివాతావరణంలో చదువుకు నేలా పరిసరాలను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు సి.నాగరాణి తెలిపారు.ఆదివారం పెనుగొండలోని డాక్టరు బి.ఆర్‌అంబేద్కర్ బాలికలగురుకుల పాఠశాలను జిల్లా కలెక్టరు సి.నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి,వసతిగృహాన్ని,పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతిపై ఆరా తీశారు. విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి జిల్లా కలెక్టరు సమాధానాలను రాబట్టారు.విద్యార్థి దశ నుండే మంచిగా చదువుకుంటే భవిష్యత్తు గొప్పగా ఉంటుందని,అప్పుడే మీ కలలుసాకారంఅవుతాయని ఉద్బోధించారు. వసతిగృహంలోఏదైనాసమస్యలు ఉంటే తెలియజేయాలని విద్యార్థిలను అడగగా త్రాగునీటి సమస్యను జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు.ప్రస్తుతం 323 మంది విద్యార్థినులు వసతి పొందుతున్నారని, ఈ వసతి గృహం నందు ఐదవ నుండి పదవ తరగతి వరకు విద్యార్థినులకు వసతి కల్పించడంజరుగుతుందని,450 మంది వరకు కెపాసిటీ ఉందని,అడ్మిషన్ జరుగుతున్నాయని వసతి గృహ ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరుకు తెలిపారు. మహిళా సెక్యూరిటీ సిబ్బందిని 24 గంటలు గృహం నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వసతి గృహం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ వసతి గృహ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గురుకుల పాఠశాల తనఖీ సందర్భంలో ఉపాధ్యాయినిలు పి.జయశ్రీ, వందన, ధర్మాని, విద్యార్థినులు, తదితర సిబ్బంది ఉన్నారు.

## మానవత సేవలు అభినందనీయం

– నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ మండలశాఖ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక ప్రమాణ స్వీకారం లింగాల వీధిలో గల రెడ్డి కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అభివృద్ధి , మనవతా విస్తరణ కమిటీ చైర్మన్ డాక్టర్ కోడూరి రాధా పుష్పవతి, డాక్టర్ రామచంద్రరాజు ఎండి ,గమిని రాంబాబు (మానవత జిల్లా నియంత్రణ కమిటీ డైరెక్టర్, జిల్లా శాంతిర్యాలి చైర్మన్) విచ్చేశారు.ఈ సందర్భంగా మనవతా విస్తరణ కమిటీ చైర్మన్ డాక్టర్ కోడూరి రాధా పుష్పవతి మాట్లాడుతూ మానవత సేవలు అభినందనీయమని అన్నారు. మండల మానవత నూతన కార్యవర్గం అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు, ఉపాధ్యక్షులు కొమ్ముల రామకృష్ణ,ప్రధానకార్యదర్శి షేక్ మస్తాన్, కోశాధికారి యలమర్తి నరసింహారావు,జాయింట్ సెక్రెటరీ నూలి నవీన్ కుమార్,ఏసీ హెల్త్ డాక్టర్ మేడపాటి జోగిరెడ్డి,ఈసీ ఎమర్జెన్సీ కంబాల మోహన్,ఈసీ ఎడ్యుకేషన్ తానేటి జెమిమా,ఈసీ అవేర్నెస్ రామోజు కృష్ణకిషోర్ లను ఎన్నుకున్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కెవిఆర్ సూర్యనారాయణ సభనుద్దేశించి ప్రసంగించారు.

## ఉపాధ్యాయులు రాంప్రసాద్ చిరస్మరణీయులు



నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పర్రు జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పని చేసి ఇటీవల మరణించిన వెంకట రాంప్రసాద్ సంస్మరణ సభఆదివారం నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ కరోనా సమయంలో పాఠశాలలఅభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతోశ్రమించారని,కొత్తగా మంజూరైన జూనియర్ కళాశాలలోవిద్యార్థులను చేర్పించేందుకు అహర్నిశలుకృషి చేశారన్నారు. పాఠశాల అభివృద్ధి తన సొంత పనిలాగా చేసిఅభివృద్ధికిమూల కారకుడుఅయ్యాడన్నారు. ప్రధానోపాధ్యా యులుగా కొనసాగుతూ గణితశాస్త్రం బోధించేవారని వారన్నారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ కుటుంబ సభ్యులకు గ్రామస్తులు మెమొంటోని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పత్తి లక్ష్మీ సంపూర్ణ, మాజీ సర్పంచ్ చినమిల్లి నరసింహారావు, చినమిల్లి వీరబాబు, పోలిశెట్టి మధుసూదన్ రావు,మంకు శ్రీనివాస్, సుబ్బలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపు ఏర్పాటు అభినందనీయం : ఎమ్మెల్యే బొలిశెట్టి



పెంటపాడు,మేజర్ న్యూస్: ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని,ముందస్తుగా ఇక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. వెలమ సంఘం నాయకులు దాసరి అప్పన్న, దాసరి కృష్ణవేణి, కిలపర్తి వెంకటరావు, బండారువెంకటరావు ఆధ్వర్యంలో అర్జున్ హాస్పిటల్ సౌజన్యంతో పెంటపాడు వెలమయువజన సంఘం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.తొలుత శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, దీన్ని గుర్తించి ముందుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు.డిసిసిబి మాజీ డైరెక్టర్ దాసరి అప్పన్న, మాజీ జెడ్పిటిసి దాసరి కృష్ణవేణి, జనసేన నాయకులు పుల్లా బాబి, లక్ష్మణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీ నుంచి జగన్నాథ రథోత్సవములు



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: చిన్న వెంకన్న ఆలయ దత్తత దేవాలయమైన లక్ష్మీపురంలోని సంతాన వేణుగోపాలజగన్నాథ స్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుంచి 17 తేదీ వరకు ప్రథోత్సవములు నిర్వహించనున్నట్లు ఆరే ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. మొదటిరోజు లక్ష్మీపురం నుంచి ద్వారకాతిరుమలకు రథోత్సవము అలాగే 17వ తేదీన తిమ్మాపురం గ్రామానికి రథోత్సవములు నిర్వహించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ పది రోజులు స్వామి వారు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కావున భక్తులు స్వామివారిని దర్శించి పెద్ద ప్రసాదాలు స్వీకరించవలెను.

## ఉపాధ్యాయులు కఠారి రామమూర్తి అభినందనీయులు



ఏలూరు,మేజర్‌న్యూస్:ఉపాధ్యాయునిగా ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది వారి ఉన్నతికి సహకరించిన ఉపాధ్యాయులు కఠారి రామమూర్తి అభినందనీయులని, ఆయన సేవలు ఇతరులకు ఆదర్శప్రాయమని ఏలూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెరుసు చిరంజీవులు అన్నారు. తొలుత ఏలూరు మున్సిపాలిటీ ఆ తర్వాత కార్పొరేషన్ పరిధిలో ఉపాధ్యాయుడిగా పని చేసిన కఠారి రామ్మూర్తి శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏలూరులో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కఠారి రామ్మూర్తి ,ఫణి రాజకుమారి దంపతులనువారి కుమార్తెలు ,ఎన్నారైలు అక్షయ,మాధురి, నీరజ ఇతర కుటుంబ సభ్యులతోపాటుఆయనస్నేహితులు, సన్నిహితులు,అభిమానులు సత్కరించారు.సన్మాన గ్రహీత కఠారి రామ్మూర్తి మాట్లాడుతూ,తన ఉన్నతికి కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు, సన్నిహితులు,సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు అందజేసిన సహాయ సహకారాలు కారణమన్నారు.వారందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు.కార్యక్రమంలోఆయనస్నేహితులు న్యాయ వాది ఉండి భాస్కర రావు, సీనియర్ పాత్రికేయులు షేక్ హజరత్, ప్రముఖులు ఎన్ రామారావు, అల్లూరి పద్మావతి పాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో విజయోత్సవ ర్యాలీ



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలం లోని మొద్దుల గూడెం గ్రామంలో గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మద్దిపాటి వెంకట రాజు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలుగా దగ్గుబాటి పురందరేశ్వరి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు విజయం సాధించిన సందర్భంగా, మొద్దులగూడెంలో ఆదివారం ఉదయం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ,మురళి బాబు, బంగారం, రేగంటి రాంబాబు, మట్టపర్తి రూపేష్ కుమార్,పాతూరి సహృదయ్,మాజీ సర్పంచ్, కట్టూరి చంటి,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ



భీమవరం,మేజర్ న్యూస్: జూలై 1వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కా రానికి ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్) ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తార న్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసి పల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## నిత్యాన్నదానానికి రూ.1లక్ష విరాళం



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: శ్రీ వకుళ మాతా నిత్యాన్నదానం ట్రస్ట్‌కు కొవ్వూరు వాస్తవ్యులు కె.కృష్ణ చైతన్య దంపతులు ఒక లక్ష విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందజేశారు. ధాతకు ఆలయ ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాటులను చేసి నిత్యాన్నదాన పత్రాలు స్వామివారి ప్రసాదాలను అందించే అభినందనలు తెలిపారు.